నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | డిసెంబర్ 21, 2023 | www.navatelangana.com

పంజుగుల గ్రామ సర్పంచ్ పద్మ సస్పెండ్

నవ తెలంగాణ - కల్వకుర్తి

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ సర్పంచ్ పండుగ పద్మ నిధుల దుర్వినియోగానికి పాల్పడడంతో ఆమెను 40 రోజుల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ శాఖ అధికారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామానికి చెందిన కొమ్ము లక్ష్మయ్య తదితరులు గత ఎడాది నిధుల దుర్వినియోగం పై ఆధారాలతో సహా పంచాయతీ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన అధికారులు సర్పంచ్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ విషయంలో సర్పంచ్ సరైన సమాధానం చెప్పకపోవడంతో 40 రోజులపాటు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో ఉప సర్పంచ్‌కు సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించాలని మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఆటో డ్రైవర్లు నిరసన



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నాకు దిగారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన మహిళలందరూ బస్సులకే పరిమితమయ్యారు, మా ఆటోలను ఎక్కడం లేదు పురుషులు తమ బైకులతో ప్రయాణిస్తున్నారు. మా ఆటోలు నడవకపోతే మా కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉందన్నారు. , పిల్లల స్కూల్ ఫీజులు, ఆటో టాక్సులు, ఎలా కట్టాలని తెలిపారు. జేశారు.డ్రైవర్ పురుగుల మందు తాగేటందుకు సిద్ధపడితే కుటుంబ సభ్యులు కాపాడారు. ప్రభుత్వం మా బాధలను పట్టించుకోని ఉచిత బస్సులను అయినా ఆపాలి లేదా ఆటో డ్రైవర్లకు జీవనభృతి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు, పల్లె తిరుపతయ్య, ఉపాధ్యక్షులు, బి సత్యం, ప్రధాన కార్యదర్శి, మోహన్ నాయక్, కోశాధికారి నరేష్ గౌడ్, కమిటీ సభ్యులు పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 12న ఛలో పార్లమెంట్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జనవరి 12న దేశంలో అందరికీ ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని ఎస్ఎఫ్ఐ, ఇతర 16 విద్యార్థి సంఘాలు చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు భరత్ అన్నారు. బుధవారం పోస్టర్లు ఆవిష్కరించారు అయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, అందరికీ ఉచిత విద్యా.ఉపాధి కల్పించాలని జనవరి 12వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి 3 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని, ఈ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రభుత్వ విద్యా సంస్థలకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందనీ, సంవత్సరానికి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్న కేంద్ర ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని, జరిమానాలు విధిస్తున్నారనీ, ప్రశ్నించే గొంతుకులను నిర్బంధించే చర్యలు ప్రజాస్వామ్యంలో ఉండరాదన్నారు. ఎన్‌టిఏఅనే ఒకే గొడుగు కింద జాతీయస్థాయి పోటీ పరీక్షలు అన్నీ నిర్వహించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బిసి విద్యార్థులకు ఇచ్చే జాతీయ స్థాయి ఫెలోషిప్ లు కోత విధిస్తున్నారని, ఈ కారణం చేతనే జాతీయ విశ్వ విద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. అందరికీ ఉచిత విద్య,అందరికీ ఉపాధి కల్పించాలని చేపట్టబోయే చలో పార్లమెంట్ కార్యక్రమానికి ప్రజాస్వామిక వాదులు అందరూ మద్దతు ప్రకటించాలన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్, నాయకులు రాము, శ్రీను, పరుశురాం, శిరీష మమత, మల్లికార్జున్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనగట్టుపల్లిను తమిళనాడు బృందం సందర్శిన



నవతెలంగాణ- హన్వాడ

జాతీయ సామాజిక భద్రత విభాగంలో రాష్ట్రపతి అవార్డు పొందిన కొండగట్టుపల్లి గ్రామాన్ని బుధవారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన సర్పంచులు మండల స్థాయి అధికారులు బుధవారం సందర్శించారు. ఇంకుడు గుంతలు నల్ల టాపులు వ్యక్తిగత మరుగుదొడ్లు స్మశానవాటికలు పల్లె ప్రకృతి వనం పాఠశాల లను పరిశీలించారు గ్రామ ప్రజలతో మాట్లాడారు రాష్ట్రపతి అవార్డు కోసం మీరందరూ ఎలా పనిచేసారని వారు చేసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమిళనాడు బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మానస బసిరెడ్డి జెడ్పిటిసి విజయనిర్మల, రమణారెడ్డి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,ఈవోపీఆర్డి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలకు రిషి కళాశాల విద్యార్థిని



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఈనెల 23 నుంచి 26 వరకు జరిగే 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల క్రికెట్ పోటీలకు జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల విద్యార్థిని ఫిర్దోస్ తస్నీమ్ ఎంపికైంది. విద్యార్థిని కళాశాల సలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాఘవేందర్ రావు అభినం దించి సన్మానం చేశారు. అదే విధంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎసీ జీ ఎఫ్ క్రికెట్ పోటీల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు అద్నాన్, విద్యార్థిని తండ్రి మాజీ క్రికెట్ క్రీడాకారుడు రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని బుధవారం మంగంపేట్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎండి ఖాదర్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, ఉపాధ్యాయులగా వారి అనుభూతులు అభిప్రాయాలు సంతోషాన్ని పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.పాఠశాల హెచ్ఎం గా కే ప్రసన్న, ఎంఈఓ గా వరుణ్, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వన్నె తగ్గని ఎర్రమిర్చి

- క్రాప్ వెల్ సీడ్‌తో అధిక దిగుబడులు
- నాణ్యమైన విత్తన ఎంపిక తోనే లాబదాయకం
- ధర పెరిగితే నష్టాల నుంచి బయటపడే అవకాశం
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 50 వేల ఎకరాలలో సాగు
- అధిక దిగుబడి ఇచ్చే క్రాఫ్ట్ వెల్ విత్తనాలను వాడండి

వన్నె తగ్గని ఎర్రమిర్చి సాగు చేయడం లాభదాయకం. క్రాప్ వెల్ వంటి విత్తనాలను వాడి ఎర్రమిర్చిలో అత్యధిక లాభాలు పొందవచ్చు. నాణ్యమైన విత్తనాల ఎంపికతో పాటు సరైన సాగు సూచనలు పాటిస్తే... దిగుబడులు పెరిగే అవకాశముంది. ప్రతికూల వాతావరణం వలన ఖరీఫ్‌లో సాగుచేసిన వరి వేరుశనగ,పత్తి పంటలు పూర్తిగా నష్టపోయాయి. ఆరు తడి పంట మిర్చి సాగు ఆశాజనకంగా ఉంది. ముఖ్యంగా క్రాఫ్ వెల్ విత్తనాలను వాడిన దగ్గర ఏపుగా పెరగడమే కాక మంచి దిగుబడులు వస్తున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ ,గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఎర్ర మిర్చిని అధికంగా సాగు చేశారు. ఒక నాగర్కర్నూల్ లోనే 25 వేలకు పైగా ఎర్రమిర్చిని సాగు చేశారు. ఎక్కువ మంది రైతులు క్రాప్ వెల్ విత్తనాలు ఎంపిక చేసుకోవడం విశేషం. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఇంద్రకల్ యాదిరెడ్డిపల్లి గగ్గల పెల్లి తాడూరు బొమ్మనపల్లి గుండూరు శుద్ధకల్ నాగర్ కర్నూల్ పల్కపల్లి తిమ్మాజిపేట పరిధిలో అత్యధిక రైతులు ఈ పంటను సాగు చేశారు. ఎర్ర నల్ల భూమిలో ఎకరాకు 40 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని రైతులు అంటున్నారు. క్రాఫ్‌వేల్ విత్తనాల వల్ల అధిక దిగుబడితోపాటు ఆశించిన స్థాయిలో మార్కెట్ ధర ఉంటుందని రైతులు అంటున్నారు. క్రాప్ వెల్ విత్తనం తెల్ల దోమ తామర త్రిప్స్ ఎర్రనల్లి పూతల పురుగు వంటి వాటి నుండి తట్టుకుంటాయి. మొలక నాటి నుండి ఏపుగా పెరుగుతుంది.కాయ దిగుబడి ప్రారంభం నుండి చివరి వరకు పొడవు తగ్గదు. ముఖ్యంగా ఆరబోసిన తర్వాత ఎరుపు రంగు ఏమాత్రం వెలసిపోదు.

ఇది విశిష్టత

మొక్క నిటారుగా అంచలంచెలుగా 100 నుంచి 110 సెంటీమీటర్ల పొడవు పెరుగుతుంది. అత్యధిక పక్క కొమ్మలు కలిగి ఉంటుంది. వైరస్ ను తట్టుకునే శక్తి ఉంటుంది. కాయలు 8 నుండి 10 సెంటీమీటర్ల పొడవు ఉండును. కాయలు మొదట ముదురు ఆకుపచ్చ వర్ణంలో ఉండి పక్వ దశలో ముదురు ఎరుపు రంగుగా మారను. కాయలు అవి గింజలు అధికంగా ఉండడం వలన తూకం బాగా వచ్చును. మార్కెట్లో సన్నని కాయలకు అధిక విలువ ఉంటుంది. మొక్కలు మధ్యస్థ ఎత్తులో అధిక కొమ్మలు కలిగి ఉండును. నాటిన 75 రోజులకి కోతకు వచ్చును. పచ్చికాయ ఎండు కాయలకు అనుకూలంగా ఉంటుంది. కాయలు అత్యధికంగా 14 నుండి 16 సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. మొక్కలు నిటారుగా మధ్యస్థ ఎత్తు 90 నుండి 100 సెంటీమీటర్లు ఉండి పక్కకొమ్మలు కలిగి ఉండును.

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేయడంలోనే సగం విజయం సాధించినట్లు. ముఖ్యంగా క్రాఫ్ వెల్ మిర్చి విత్తనాలను ఉపయోగించడం వలన అధిక దిగుబడితోపాటు అత్యధిక ధర ఉంటుంది. అనేక రకాల తెగుళ్లను తట్టుకునే శక్తి కలిగిన క్రాఫ్ వెల్ విత్తనాలను వాడండి. అత్యధిక దిగుబడులను పొందండి.

జే.బాలరాజు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ ట్రేడర్స్ షాప్ నాగర్ కర్నూల్

సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976ను పునరుద్ధరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

కేంద్ర ప్రభుత్వం తక్షణమే సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 పునరుద్ధరించాలని సీఐటీయూ సీనియర్ నాయకులు కే గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మెడికల్ సేల్స్ అండ్ రిప్రెజెంటేటివ్స్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ టౌన్ హాల్ నుండి భారీ బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా అశోక్ చౌరస్తా, వన్ టౌన్ చౌరస్తా ,రామ్ మందిర్ చౌరస్తా ,పన్ చౌరస్తా, గడియారం చౌరస్తా, పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా, ఎర్ర సత్యం చౌరస్తా, డీఈఓ ఆఫీస్, రాజేంద్రనగర్, భయముతోట, మెట్టుగడ్డ ,ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, న్యూ టౌన్ మీదుగా టీటీడీ కళ్యాణమండపం దగ్గర సమ్మె శిబిరం లో ధర్నా జరిగింది.ధర్నాకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే. గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి లు హాజరై ప్రసంగిస్తూ మెడికల్రిప్స్ సమస్యల పరిష్కారంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 1976 సేల్స్ ప్రమోషన్ యాక్ట్ ను రద్దు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తిరిగి ఆక్ట్ ను పునరుద్ధరించాలని. మందుల ధరలు తగ్గించాలని, మందులపై జీఎస్టి ఎత్తివేయాలని, మెడికల్ రిప్పులకు ఉద్యోగ భద్రత ,పిఎఫ్, ఈఎస్ఐ ,బోనసు, గ్రాటివిటీ ,పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, వేధింపులు పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. సమ్మె శిబిరానికి మద్దతుగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ,బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైనుద్దీన్, శ్రావణ్ కుమార్, మెడికల్ ఏజెన్సీల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, మెడికల్ హెూల్ సేల్ షాప్ ల రిటైల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పుల్ల, ఐ ఎం ఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ,మెడికల్ అసోసియేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్రాన్, శోభన్ యాదవ్ , సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ,పట్టణ సీఐటీయూ కన్వీనర్ రాజకుమార్, మారుతి, రమేష్, అమరేందర్, నవీన్, భాను, శివ,ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో మెడికల్ రిప్రజెంటేటివ్ లు పెద్ద సంఖ్యలో హాజరైనారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని మందుల ధరలు తగ్గించాలని, జీఎస్టీ ఎత్తివేయాలన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు రాజాపూర్ పాఠశాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ- రాజపూర్



ఈనెల 23 నుంచి 25 వరకు హనుమ కొండలో జిల్లాలో జరిగే 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ కు చెందిన మౌనిక ఎంపి కైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆనంద్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వాడన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుని పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల పరిశీలకుడిగా నాగరాజు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



నిర్మల్ లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నేటి గురువారంనుంచి ఈనెల 23 వరకు జరిగే .స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగం 67వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ కు జిల్లాలోని కోయిలకొండ మండలం సూరారం జెడ్పీహెచ్ఎస్ పీఈటీ బి.నాగరాజు పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రాంరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నాగరాజు సీనియర్ సాఫ్ట్ బాల్ క్రీడాకారుడిగా రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. పలు సార్లు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు కోచ్గా వ్యవహరించారు. గతంలో రెండుసార్లు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు పరిశీలకుడిగా వెళ్లారు. నాగరాజు నియామకంపై జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు దూమర్ల నిరంజన్, జగన్మోహన్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు సాధిక్అలీ, రాఘవేందర్, ఉదయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

దేవుడు చూపిన మార్గంలో ముందుకుపోదాం

- మైనార్టీలకు చేసిన వాగ్దానాలను నెరవేరుస్తాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేవుడు చూపిన మార్గంలో మనమందరం ముందుకు పోదామని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం సద్దల్ గుండ్ లో మంగళవారం రాత్రి రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపో స్టలిక్ మినిస్ట్రీస్ ప్రాంగణంలో పాస్టర్ దాసరి సామ్యేల్ నిర్వహణలో దాసరి సుందర్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల పాస్టర్లు దైవ సేవకుల వేదికగా జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాస్టర్ పీఏ. దేవదాస్ ప్రార్థనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ కు చెందిన పాస్టర్ రెవరెండ్ బాలు భాగ్యరాజ్ దైవ సందేశం. ఇచ్చారు. ఏసుక్రీస్తు జననం ప్రాముఖ్యత తదితర విషయాలపై ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతిదూతగా వచ్చిన యేసు ప్రపంచానికి శాంతి సందేశం అందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మీరందరూ ప్రార్థించాలన్నారు. మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరు స్తుందన్నారు. ఎమ్మెల్యేను ఘనంగా సన్మానం చేశారు. క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో పాస్టర్ రాబర్ట్ వెస్లీ , పాస్టర్ దాసరి సామ్యేల్, దాసరి సుందర్, డీఆర్ వీ, ప్రసాద్ రావు, ఆర్.జాన్, ప్రేమ్రాజ్, విజయభాస్కర్, శ్రీకాంత్, ఆర్.ప్రసాద్, తిమోతి, ప్రకాశ్, ఎంఐ.జాన్, హన్మంతురావు, బాల్ రాజు, టైటస్ రాజేందర్, ప్రశాంత్, ప్రవీణ్, అనిల్, రాకేష్, విజయ్ మార్, మునీందర్, యేహాన్, ఏసేపు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

అడ్డాకల్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ విద్యార్థినీ విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడ్డాకల్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్,అమెరికన్ సైకలాజికల్ అసో సియేషన్ మెంబర్ డాక్టర్ పి. లక్ష్మణ్ బోధించారని తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంచి ఫలితాలను సాధించడానికి మెలకువలు సూచిం చారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లి దండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ప్రతి విద్యార్థి కనీసం 5 గంటలు చదవాలని అన్నారు. ప్రతి మనిషికి సామర్థ్యం ఉంటుంది.ఆ సామర్థ్యాన్ని వెలికి తీయడ మే మన కర్తవ్యంగా భావించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ర్యాంకుల కోసం కాకుండా విషయ పరి జ్ఞానం కోసం చదవాలని లక్ష్మణ్ అన్నారు. దీంతో విద్యార్థులు భవిషత్‌లో మంచిగా రాణి స్తారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ మాట్లాడుతూ ప్రేరణ తరగతులను విద్యా ర్థులు భాగ ఉపయో గించుకోవాలని అన్నారు.ఈ 90 రోజుల్లో భాగ కష్టపడని అన్నారు.విద్యాశాఖలో ఈ సంవత్సరం రెండు ప్రేరణ తరగతులు నిర్వహించ మన్నారు. ఫిబ్రవరి లో మరొక ప్రేరణ తరగతులు ఉంటా యన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎం ఓ దుం కుడు శ్రీనివాసులు, సిఎం ఓ బాలు యాదవ్ మండల నోడల్ అధికారి వి.కురుమూర్తి మాట్లాడారు.వివిధ ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ప్రసన్నకుమార్, ప్రకాష్, ఫాయజొద్దీన్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



పెండింగ్ కేసులపై సమీక్ష



- డీఎస్పీ కే. సత్యనారాయణ

నారాయణపేట టౌన్ : నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కే.సత్యనారాయణ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో బుధవారం మక్తల్, మరికల్ సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐ లను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగ డీఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాలపై వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని తెలిపారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలని, కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని అన్నారు. గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి అని సూచించారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలి, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి చాలెంజిగా విధులు నిర్వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసుల చేదన గురించి అన్ని కోణాల్లో సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి తరచుగా శిక్షణ తరగతులు నిర్వహించి వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. దొంగతనాల నిర్మూలన కొరకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. రాబోయే ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకునీ గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకం అవుతూ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ లు రామ్ లాల్, రాజేందర్, ఎస్ఐ లు హరి ప్రసాద్ రెడ్డి, కూర్మయ్య, విజయ్ భాస్కర్,మల్లేష్, గౌకరీ, ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన



అలంపూర్ : వికసిత్త సంకల్ప భారత్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టే పథకాలను లఘు చిత్రం ద్వారా బుధవారం అలంపూర్ మండలంలోని గుందిమల్ల, బైరంపల్లి గ్రామాలలో క్యాతూర్ ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. టీబీ, షుగర్, క్యాన్సర్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్మూలనపై ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ ప్రాసూన రాని, డాక్టర్ ప్రతిభాస్ఫూర్తి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీకాంత్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్కమ్మ, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ శివకుమార్, వైద్య సిబ్బంది భాలీశ్వరయ్య శెట్టి, బైరంపల్లి, గుంది మల్ల , సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ..
పరామర్శించిన మంత్రి జూపల్లి



వనపర్తి : వనపర్తి జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పానగల్లు మండలం దావాజపల్లి గ్రామానికి చెందిన శివ. రాంబాబు కుటుంబ సభ్యులను కొల్లాపూర్ నియోజక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ. పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం పరామర్శించారు. ఈనెల 18న ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పానగల్ మండలం దావాజ్ పల్లి గ్రామానికి చెందిన శివ తండ్రి రాములు, రాంబాబు తండ్రి నాగేంద్రం కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరా మర్శించారు. మధ్యాహ్నం వనపర్తి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లోని మార్చురీ వద్ద బాధిత కుటుంబాలను మంత్రి జూపల్లి కృష్ణారావు పరా మర్శించారు. సందర్భంగా ఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. మంత్రి వెంబడి కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

కోడిపంద్యాలు ఆడుతున్న వారిపై ..
టాస్కోర్స్ పోలీసుల దాడులు

ఊట్కూర్ : కోడి పంధ్యా లు ఆడుతున్న వారి పై ట్రాన్స్పోర్స్ పోలీసులు దాడులు చేసిన సంఘటన మక్తల్ మండల పరిధిలోని మంతన్ గౌడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై 2 ఆచారి తెలిపిన వివరాల ప్రకారం విధంగా ఉన్నాయి.. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతన్ గౌడ్ గ్రామ శివారులో కోడిపంద్యాలు ఆడుతున్న 08 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 16,710/- రూ. నాలుగు కోడిపుంజులను, 8 బైక్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై 02 ఆచారి కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణం లో 25 వ వార్డుకు చెందిన నక్క లక్ష్మి అనారోగ్యం పాలై మృత్యువాత పడింది. మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి సమాచారం అందించడంతో బాధిత కుటుంబానికి రూ. 5000 రూపాయలు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, వనపర్తి పట్టణ ఓ బి సి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వెంకటేష్, ఆర్ బి రవి సాగర్, ఈశ్వర్ గౌడ్, శశాంత్ గౌడ్, రాజేష్లు నక్క లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



ట్రాన్స్కో ఉద్యోగి ప్రతిభ

ఆత్మకూరు : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి చెందిన రాము ట్రాన్స్కో విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 నుంచి 20 వరకు ఖమ్మంలో జరిగిన ట్రాన్స్కో డిస్కంల టెన్నిస్ గవర్నమెంట్ పోటీలలో ప్రతిభ కనబర్చారు. లాంగ్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో మొదటి స్థానం, ఓపెన్ డబుల్ ,సింగిల్ నందు మొదటి స్థానం సంపాదించారు. అదేవిధంగా కేరళలో జరిగే జాతీయ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్టు ఆయన పేర్కొన్నారు .అందుకుగాను ఆయన మిత్రులు ,గ్రామస్తులు రాము కు అభినందనలు తెలిపారు.



కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : జిల్లాలో కో-ఆపరేటివ్ సొసైటీ బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కో ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం అంశం పై వనపర్తి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారంసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార్ సే సమృద్ధి నినాదాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సహకార సంస్థల బలోపేతానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయని అన్నారు. జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పాడి, మత్స్య, సహకార సంఘాల ద్వారా స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచడానికి మేలురకమైన బర్రెలు, ఆవుల పోషణ, పునరుత్పత్తి పై రైతులకు అవగాహన సహకార కార్యక్రమాలు, చేపట్టవలసిన పనులపై దృష్టి సాధించాలని అన్నారు. సహకార సంఘాల సహకారంతో స్థానిక ఉత్పత్తులను పెంచేలా క్షేత్రస్థాయిలో అమలుపరిచే ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాలను బలోపేతం చేసి బహుళ ప్రయోజనాలు సాధించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గాగంగ్వర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘునాధ రావు, వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి సురేష్, మత్స్యశాఖ అధికారి రెహమాన్, జడ్పీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, డి ఆర్ డి ఏ నరసింహులు, డిపిఓ సురేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : జిల్లాలోని ఆస్పత్రులు స్కానింగ్ సెంటర్ లపై వైద్యశాఖ అధికారులు నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా ఐ డీ ఓ సీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బేటి బచావో బేటి పడావో, పి సి పి ఎన్ డి టి యాక్ట్ పై జిల్లా వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరం, అబోర్షన్లులకు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లు , అక్రమంగా, అభార్షన్స్ నిర్వహిస్తున్న ఆసుపత్రులపై నిఘా పెంచాలన్నారు. నిబంధనలకు లోబడి లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సమాఖ్య సభ్యులతో పీసీపీ ఎన్ డి టి యాక్ట్ (గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ) చట్టం పై అవగాహనా కల్పించాలన్నారు. గ్రామాల్లో కళా జాతా బృందాలను ఉపయోగించుకొని అవగాహనా కార్యక్రమాలు చేయాలన్నారు. అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు అన్ని రంగాలలో విద్య ఉపాధి లో ముందు ఉన్నారని, అమ్మాయిలు అంటే వివక్ష ఉండరాదని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గాంగ్వర్ , జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్. జయచంద్ర మోహన్ డిప్యూటీ సీఎంహెచ్వో శ్రీనివాసులు, ఐఎంఏ ప్రసిడెంట్, జిల్లా వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు..
వీపనగండ్ల మధుగని శశింద్ర ఎంపిక



వీపనగండ్ల : వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మధుగని పెద్ద రాముడు, లక్ష్మీల దంపతుల కుమారుడు మధుగని శశింద్ర జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది . యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేల్ టి ఎస్ ఆర్ జేసీ గురుకుల కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతూ రెజ్లింగ్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ నెల 18, 19 తేదీల్లో హైదరాబాదులో జియ గూడ లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 పోటీల్లో పాల్గొని మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 24న న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. మధుగని శశింద్ర జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల, రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్నేహితులు, పలువురు అభినందిస్తూ జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఘనంగా పోచమ్మ ఉత్సవాలు

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మదనాపురం : మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామ తండాలో బుధవారం తండావాసులు పోచమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా గిరిజనుల పిలుపు మేరకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారి ఆలయాల్లో కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం కార్యకర్తల ఇండ్లను సందర్శించి పలుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, మార్కెట్ ఛైర్మెన్ శ్రావణ్ రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, సర్పంచులు కొట్ల రాములమ్మ తిరుపతయ్య,శ్రావణి జమ్ములు, శివశంకర్,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మదనాపురం అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాసులు వర్ధంతి

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాసులు 25వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గోపి, మండల నాయకులు వెంకటేష్, రమేష్ మాట్లాడుతూ.. జే శ్రీనివాసులు ఉమ్మడి జిల్లాలో బీడీ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం బీడీ కార్మికుల ఐక్యమత్యం చేసి యాజమాన్యంలో అనుసరిస్తున్న టువంటి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తూ ఉండే వారని, తేదీ 20 డిసెంబర్ 1998 రోజు నారాయణపేటలో జరుగుతున్న సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో మార్గ మధ్యలో ప్రమా దానికి గురై చనిపోవడం జరిగిందని, ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి పునాధి వేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి గా నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు. జి శ్రీనివాసులు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుచ్చన్న, శ్యాంసు ందర్, రాఘవేంద్ర ,విష్ణు, శ్రీను, రవి, నరసింహ, నాయకులు గోపాల్, వెంకటేష్ ,శ్రీను ,టివి రవి , అంజి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

నారాయణపేటటౌన్ : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు.18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎలాంటి మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్ కుమార్, ఆర్డిఓ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మదనాపురం : కార్యకర్తలందరూ దైర్యంగా ఉండాలని, తనను నమ్మిన ప్రతి ఒక్కరిని కనురెప్పలా కాపాడుకుంటానని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని నరసింగపురం గ్రామంలో బుధవారం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రజల మధ్య ఉంటూ ఎన్నో అభివృద్ధి పనులను చేశానని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్తితిలో ప్రజలు మార్పు కోరడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ మెజారిటీతో ఓటమి పాలయ్యానన్నారు. తప్పులను సవరించుకొని పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని, అభివృద్ధి చేయకుండా అధికార పార్టీ ఆడే ఆగడాల పట్ల నిలదీసేందుకు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, దేవరకద్ర మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, ఎంపీపీ పద్మావతమ్మ, జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





ఉప సర్పంచ్‌కు ...
మాజీమంత్రి పరామర్శ

వనపర్తి : హైదరాబాద్ లోని కొండాపూర్ యశోద అసుప త్రిలో భుజం శస్త్ర చికిత్స చేయించుకొని కోలుకు ంటున్న వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం కన్మనూరు ఉప సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఆర్థికసాయం

మదనాపురం : మండలంలోని రామన్‌పాడ్ గ్రామానికి చెందిన దారమోని రాములు అప్పుల బాధ తాళలేక గత వారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు పీసీసీ మైనారిటీ కార్యదర్శి అంజాద్అలీ తెలిపారు.బుధవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత రాములు కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉండి కాపాడు కుంటామని తెలిపారు. వీరి వెంబడి మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు శ్రీధర్ రెడ్డి, ఖదీర్, రంగన్న, కాషన్న, హనుమంతు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్ రెడ్డి ప్రజల కోసం జీవితాన్ని ధారపోశారు..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవతెలంగాణ -కల్వకుర్తి

ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి సీపీఐ(ఎం) పార్టీ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన గొప్ప వ్యక్తి దేశం వెంకట్ రెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో వెంకట్ రెడ్డి నాలుగవ వర్ధంతి బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ వెంకట్ రెడ్డి జోహార్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపించే వారిని గుర్తు చేశారు. వెంకట్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి సతీమణి విజయమ్మ సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు, సీపీఐ(ఎం) నాయకులు ఏపీ మల్లయ్య, అంజనేయులు, బాల్ రెడ్డి, కానుగుల వెంకటయ్య, రైతు సంఘం నాయకులు కిషోర్, పెంటయ్య, సుల్తాన్, కేశవులు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యూసుఫ్ బాబా, వార్డు సభ్యులు గౌసుద్దీన్, గణేష్, శ్రీశైలం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- బిజినేపల్లి

డిసెంబర్ 20 నవ తెలంగాణ. మండలంలోని సాయినీ పల్లి గ్రామానికి చెందిన యాదగిరి కుమారుడు గౌరీ శంకర్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. గత నెల రోజుల క్రితం ఆ విద్యార్థికి ఆరోగ్యం బాలేక పోతే ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది పరీక్షించిన వైద్యులు తన తలలో బ్లడ్ క్లాట్ అయిందని దాదాపు 3 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు వైద్యులు చెప్పారు ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గత వారం రోజుల క్రితం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది... హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్లో వైద్యం కోసం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను సర్పంచి అవంతి శంకర్ సమక్షంలో తండ్రికి అందజేశారు.

కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా డి. చంద్రశేఖర్

నవ తెలంగాణ - కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా డి. చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఏవో గా పని చేసిన శ్రీనివాసులు ను అచ్చంపేట ఆర్డిఓ ఆఫీస్ ఏవోగా బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్. ప్రస్తుతం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఈ సెక్షన్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న డి.చంద్రశేఖర్ కు కలెక్టరేట్ ఏవో గా అదనపు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా పదరా తాహసిల్దారుగా పనిచేస్తున్న తబితారాణిని ఉప్పునుంతల తాహసిల్దారుగా, అచ్చంపేట తహసీల్దారుగా పనిచేస్తున్న శైలేంద్ర కుమార్ ను పదరా తాహసిల్దారుగా, పెంట్లవెల్లి తహసిల్దారుగా పనిచేస్తున్న జమీల్ ను కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయ ఏవోగా, కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఏవో గా పని చేస్తున్న నయాబ్ తహసిల్దార్ హిమబిందును పెంట్లవెల్లి తాహసిల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు.

మద్యం దుకాణాన్ని తొలగించకపోతే ఆందోళనలు నిర్వహిస్తాం : డివైఎఫ్ఐ

నవతెలంగాణ - ఉప్పునుంతల



అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల కేంద్రంలోని జిల్లా ఉన్నంత పాఠశాల సమీపంలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే తొలగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎం.ఎస్.జి వైన్స్ షాప్ ని తక్షణమే తొలగించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. పాఠశాల సమీపంలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు చదువుకి ఆటంకం కలిగే ప్రమాదం ఉందని వారు అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మద్యం దుకాణం ముందుగా వెళుతుంటే దృష్టి పడే ప్రమాదం ఉందన్నారు. ఉదయం సాయంత్రం ప్రతిరోజు మద్యం దుకాణం ముందు నుంచే విద్యార్థులు వెళ్ళవలసి ఉంటుంది కాబట్టి విద్యార్థుల చదువులో పై ప్రభావం పడుతుంది కనుక తక్షణమే మద్యం షాప్ యజమాన్యం వైన్ షాప్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. దారి గుండా వెళుతుంటే అమ్మాయిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకి పంపించాలంటే ఇబ్బంది పడుతున్నారనీ గుర్తు చేశారు. తక్షణమే విద్యాధికారి మరియు ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని తొలగించాలని లేకుంటే డివైఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

సీఎంని కలిసిన గొడుగు మహేష్ యాదవ్



నవ తెలంగాణ -వంగూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చాంబర్లు బీసీ సంఘాల ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఎనుముల రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛ ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ ని విడుదల చేయాలని, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు .

ఇసుక ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండల కేంద్రంలో బస్టాపు సమీపంలో బుధవారం ఎనిమిది గంటలకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానిని అదుపులోకి తీసుకుని విచారించి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల వినతి..

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి గొల్లోనిపల్లి , పలుగు తండా , తదితర తండాల విద్యార్థుల చదువులకు సహకరించాలని కుప్పగండ్ల గ్రామ సర్పంచ్ లెటర్ ద్వారా కల్వకుర్తి ఆర్టీసీ అధికారులకు కు వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తి నుండి కుప్పగడ్ల వరకు వచ్చే బస్సును ఆమనగల్లు వరకు నడిపించడం తో విద్యార్థుల చదువులకు ఉపయోగకరంగా ఉంటుందని వారు వినతిలో కోరారు. మా చదువులు సాగేవిధంగా బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , పరమేష్, వైశాలి తదితరులు ఉన్నారు.

29న ఎన్నికల ఖర్చుల పరిశీలన

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- ఈనెల 21వ తేదీ నుండి 28వ తేదీ వరకు
- ఖర్చుల సమర్పణపై సందేహాలకు నివృత్తి
- అధికారులు

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 43 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్ణీత తేదీలోగా పూర్తిస్థాయి అకౌంట్స్, ఎన్నికల వ్యయం వివరాలను జనవరి 2వ తేదీ వరకు అందించాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అవుతారని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడు నియోజకవర్గాలకు చెందిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలు నిలిచిన అభ్యర్థులు అభ్యర్థుల ప్రతినిధులతో ఎన్నికల్లో ఖర్చు చేసిన లెక్కల అకౌంట్స్ వివరాల సమర్పణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.ఎన్నికల వ్యయంపై కఠిన నిబంధనల ప్రకారంబిల్లులు, ఓచర్లతో సహా లెక్కచూపించాలన్నారు.విఫలమైతే మూడేళ్ల కాలానికి అనర్హత వేటు పడుతుందన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల కమిషన్‌కు ఖర్చు వివరాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఎన్నికల ఫలితాలు వెల్లడైన



30 రోజుల్లోగా అభ్యర్థి ఖర్చు వివరాలు పూర్తి స్థాయిలో లెక్కలతో సమర్పించాలని, లేకుంటే ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 10 ఏ నిబంధన కింద కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తుందన్నారు. ఎన్నికల్లో కొత్తగా పోటీ చేసిన అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాల అకౌంట్స్ సమర్పించడానికి సందేహాలు ఏమైనా ఉంటే రేపటినుండి ఈనెల 28వ తేదీ వరకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సహాయ వ్యయ అధికారులు అందుబాటులో ఉంటారని వారికి చూయించి లెక్కలను సరిచూసుకోవాలని సూచించారు.ఈనెల 29వ తేదీ నుండి జనవరి 2వ తేదీ వరకు 4 రోజులపాటు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కేంద్ర ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి అకౌంట్స్ పరిశీలన చేస్తారని ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పూర్తిస్థాయి లెక్క పక్కాగా ఉండాలన్నారు. చేసిన ప్రతి పైసకు సరైన ఆధారం చూపాలన్నారు. ప్రతి వ్యయానికి సంబంధించిన రశీదులు, ఓచర్లు తప్పకుండా పెట్టుకోవాలన్నారు. అభ్యర్థి చివరగా సమర్పించే ఖర్చుల వివరాలతోపాటు వీటిని జతపర్చాలన్నారు. ఎన్నికల నిబంధన 1961 ప్రకారం ఓచర్లు, బిల్లులు చూపకుంటే చర్యలకు అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.పోటీలు ఖర్చు చేసిన లెక్కల అకౌంట్స్ను ఎలా సమర్పించాలో అనే అంశంపై అధికారులు అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధుల ఏజెంట్లకు అవగాహన కల్పించారు.జాగ్రత్తగా ప్రతి లెక్కను పరిశీలించుకుని సమర్పించాలని అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ అధికారులు శ్రీనివాస్ బాబు, శ్యాంబాబు, ఏ ఈ ఓలు రాజశేఖర్ రావు, శ్రీరాములు, రవికుమార్, మన్సూర్ ఖాన్ జాంగిర్ వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రం నుండి గోదల్ గ్రామానికి వెళ్లే మార్గంలో రైతు వేదికకు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 26 లోని ఐదు ఎకరాల 20 గుంటల భూమిని పేదలకు ఇళ్ల స్థలాలకొరకు ఇల్లు నిర్మాణం చేసుకొనుటకు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ సలీమొద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గత 2012 లో పేదల పక్షాన పోరాటం చేసి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం చేయగా, అప్పట్లో పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని వారు గుర్తు చేశారు. అట్టి ప్లాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని రద్దుచేసిందని, అయినప్పటికీ అర్హులైన వారికి ఎలాంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఇప్పటికీ చేపట్టలేదని



అన్నారు. పేదలు ఇండ్ల నిర్మాణం చేసుకోకుండా నిరుపేదలను గత తెలంగాణ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించిందని ఆయన ఆరోపించారు. పేదలు తమ శక్తి మేరకు ఇండ్లు నిర్మించుకుంటామని అడిగినప్పటికీ అనుమతి ఇవ్వలేదని అర్హులైన వారికి ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని అనేకసార్లు బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన, అనేక నిర్బంధాలు పోలీసుల అరెస్టులు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించడం వల్లే రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానీయకుండా గద్దె దింపడం జరిగిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగిందని పేద ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తుందని ఆశిస్తున్నామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇళ్ల స్థలాల పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. మండల కేంద్రంలో ఇంటి స్థలాల కోసం నిరుపేదలు ఇప్పటికీ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం అధికారులు స్పందించి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి లాల్ మహమ్మద్ ఆంజనేయులు బాలయ్య తదితరులు ఉన్నారు.

వంగూరు మండల వాసికి ఓయూ డాక్టరేట్

నవ తెలంగాణ -వంగూరు

రైతు బిడ్డ శ్రీనయ్యకు ఓయూ డాక్టరేట్. నల్లమల్ల ఫారెస్ట్ నివాసి రైతుబిడ్డ అయిన బాదమోని శ్రీనయ్య ఓయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నా సందర్భంగా స్నేహితులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ వి.బి నరసింహ సీఎస్ఈ, ఓయూ పర్యవేక్షణలో ఈ గవర్నమెంట్ కోసం క్లౌడ్ కంప్యూటింగ్ అడాప్షన్ మోడల్ ఐటీ సేవలు అందించడానికి క్లౌడ్ కంప్యూటింగ్ తప్పనిసరిగా ఒక కొలవగల, అనువైన మరియు వినియోగానికి చెల్లింపు చేసే మార్గం కోసం నమూనా విభాగంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు గ్రామంలోని నిరుపేద రైతు బిడ్డ రెండో కూమారుడైన. శ్రీనయ్య చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాడు. తన తల్లిదండ్రులైన



బాదమోని నారాయణ, తల్లి యశోద వ్యవసాయ కూలీలుగా పనిచేసుకుంటూ ఏడవ తరగతి వరకు చదువుపించారు . ఈ తరుణంలోనే తన చదువును ఆటంకం ఏర్పడిన చదువును నిర్లక్ష్యం చేయకుండా లేదా మానేయకుండా తన అన్నగారైన బాదమోని బాలరాజు ప్రోత్సాహంతో చిన్నప్పుడే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష రాసి , నాగార్జున సాగర్‌లో ప్రవేశం పొంది, అక్కడి నుండే తన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీఈడి, ఎంసీఏ, ఎంటెక్ లను పూర్తి చేసినారు. అదేవిదంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదిక జరిగిన ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్లను, భాష్ప వాయువులను, పోలీసుల కాల్పులను సైతం లెక్క చేయకుండా తెలంగాణ ఏర్పడేంత వరకు అలుపెరగని పోరాటం చేశారు. చివరకు తన అంతిమ పీహెచ్‌డీ లక్ష్యాన్ని చేరుకొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్. యం వెంకట్ దాస్ , ఓయూ ఆధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, ఆత్మీయ మిత్రులు మరియు కుంటుంబ సభ్యులు శ్రీనయ్యను అభినందించారు.

ఉపాధ్యాయులకు రెమినరేషన్ చెల్లించేలా కృషి చేయాలి

నవతెలంగాణ- కందనూలు

సంవత్సరం నాగర్ కర్నూలు జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల జవాబు పత్రాలను స్పాట్ మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు వెంటనే రెమినరేషన్ చెల్లించేలా కృషి చేయాలని బుధవారం డిఈవో గోవిందరాజులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, రవీందర్ లు వినతి పత్రాన్ని సమర్పించారు. స్పాట్ వాల్యూయేషన్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు 8 నెలలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడం పాఠశాల విద్యాశాఖ సంచాలకులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు డీఈఓ కు వినతిపత్రాన్ని అందజేసి డిమాండ్ చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటయ్య, రవీందర్ లు ఒక



ప్రకటనలో తెలిపారు.

కిలిమంజారో పర్వతారోహణకు సహకరించాలి





అచ్చంపేట రూరల్ : ఎవరెస్టు లాంటి శిఖరాలను అధిరోహి ంచేందుకు విద్యార్థులు సాహసాలు చేస్తూనే ఉంటారు..ఇలాంటి సాహసమే ఇటీవల తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల లోని పదర మండలం, చిట్లంకుంట గ్రామానికి చెందిన మూడవత్ జైరామ్ నార్త్ సిక్కింలో ఉన్న ఏ ఎల్ డి- 22 అనే శిఖరాన్ని అధిరోహించి రికార్డు నెలకొల్పారు. ఇప్పుడు అతనికి దక్షిణ ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతారోహణకు అవకాశం వచ్చింది. కాగా నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన అతను దాదాపు 3 లక్షల రూపాయల పైగా ఖర్చు తో కూడుకున్న కిలిమంజారో పర్వతారోహణకు దాతలు సహకరించాలని కోరుతున్నారు. బుధవారం నాడు అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన పాత్రికే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఇటీవలే నార్త్ సిక్కింలో ఉన్న 5300 మీటర్లు (17,300 ఫీట్లు) ఎత్తున ఉన్న ఏ ఎల్ డి- 22 శిఖరం అధిరోహించి ఆ శిఖరం పై మన భారతీయ జెండా ఎగరవేసిన సన్నివేశం చాలా ఆనం దాన్ని, ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. దక్షిణ ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరో హించడానికి తనకు అవకాశం వచ్చిందని, దాతలు ముందుకు వచ్చి అవకాశం కల్పించి నట్లయితే మన దేశ కీర్తి ప్రతిష్టలను నిలుపుతానని, దానికి మూడున్నర లక్షలకు పైగా ఖర్చు అవుతుందనీ, దాతలు సహాయం చేసినట్లయితే మన తెలంగాణ ప్రతిష్టతో పాటు దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తానని, పేదరికంలో ఉన్నానని, దాతలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్నానీ తెలిపారు. తన ఫోన్ పే నంబర్ 8309417487 కు దాతలు సహకారం అందించాలని జయరాం కోరారు.

అంగన్వాడి మినీ కేంద్రాల బలోపేతం కోసం సర్వే

నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న మిని కేంద్రాలను సర్వే చేయడం జరుగుతుంది. ఈరోజు తాడూర్ మండలం లో ఉన్న భాలాన్ పల్లి, తాడూర్ అలాగే నాగర్ కర్నూల్ మండలం లో ఉన్నటువంటి వెంకటాపూర్, మరియు తెల్కపల్లి మండలం లో ఉన్న రాంరెడ్డిపల్లి అంగన్వాడి మినీ కేంద్రాలను పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.విజ్ఞాన్ గారు సందర్శించి ఆయా కేంద్రాలలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు పిల్లల పైన తీసు కుంటున్న టువంటి శ్రద్ధ, బోధన, పూర్వ ప్రాథమిక విద్య పిల్లలకు ఏ విధంగా అంది స్తున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఈ శంకరయ్య, సూపర్ వైజర్లు వనజ , కృష్ణవేణి పాల్గొన్నారు.



అడవులను రక్షించుకోవడం అందరి బాధ్యత

- వటవరపల్లి గ్రామ సర్పంచ్ చత్రు నాయక్



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అడవులను రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని వటవర్లపల్లి గ్రామ సర్పంచ్ చత్రు నాయక్ అన్నారు. బుధవారం అమ్రాబాద్ మండలం వటవర్ల పల్లి గ్రామంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చత్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన అడవుల సంరక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేసవికాలం లో ఆకులు రాలి గడ్డి ఎండుకపోవడంతో అడవిలో మంటలు రావడం జరుగుతుందని, అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం వెళ్లే వ్యక్తులు అడవికి ఎలాంటి హాని కలిగించవద్దని కోరారు. అడవులను కాపాడుకుంటేనే సకాలంలో వర్షాలు పడతాయని, పర్యావరణాన్ని కాపాడుకోగలం అని వివరించారు. చెట్లను నరకడం, మూగ జీవులను, జంతువులను వేటాడితే చట్టరీత్యా కటిన శిక్షలు ఉంటాయని, నల్లమల అడవి ప్రాంతంలో మంటలు వచ్చిన సమయంలో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ నివారణ కూడా మనందరి బాధ్యత అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మంజుల, వాసవి, గ్రామ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు శ్రీను నాయక్, రమేష్ సాలమ్మ బీట్ ఆఫీసర్లు తేజ, శిల్ప, మాధవరెడ్డి ముత్యాలు, శరత్ గ్రామ ప్రజలు కర్నాటి శ్రీనివాస్ ,పరమేశ్వర్, నంద లాలయ్య, పత్యా నాయక్ ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజిపేట

సిజిఆర్ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్) స్వచ్ఛంద సంస్థ, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాజీపేటలో ఉన్న ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యంగ్ ఎర్త్ లీడర్షిప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలని భావి భారత పౌరులుగా వారు పర్యావరణ పరిరక్షణ కు పాటుపడితేనే జీవుల మనుగడ సాధ్యమౌతుందని లేకపోతే పర్యావరణ మార్పుల వలన ఇప్పటికే ఉష్ణోగ్రతలు పెరగడం వంటి ప్రమాదాలు ఏర్పడి భవిష్యత్తు లో భూమి మీద జీవుల మనుగడ కష్టమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సిజిఆర్ అధ్యక్షులు లీలలక్ష్మా రెడ్డి మాట్లాడుతూ భూమాత ను కాపాడుకోవాలని భూమి లేకపోతే మనం లేము అని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ అందరూ పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు నాయకత్వం వహించి ప్రకృతిని కాపాడాలని పర్యావరణ శాస్త్ర వేత్త ఉమా మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఎర్త్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీఎస్ఓ కృష్ణా రెడ్డి లక్ష్మా రెడ్డి పర్యావరణ శాస్త్రవేత్త ఉమమహేశ్వర్ రెడ్డి ఎర్త్ క్లబ్ మెంటార్ టీచర్స్ కిరణ్ కుమార్ అశోక్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

నవతెలంగాణ- తెలకపల్లి



బడి ఈడు వయసుగల పిల్లలందరూ బడిలోనే ఉండాలని బొప్పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ అన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష విద్యాశాఖ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహి ంచిన బడి బయటి విద్యార్థుల గుర్తింపు మరియు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల యొక్క గుర్తింపు సర్వేలో భాగంగా మండల పరిధిలోని బొప్పల్లి మరియు జంగమోనిపల్లి గ్రామాలలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా బొపల్లి గ్రామంలో ఇటీవల మధ్యలో బడి మానేసిన యాదగిరి అనే విద్యార్థిని గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థిని బడిలో చేర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, రామేశ్వర్ రావు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్యాంసుందర్ మరియు ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్ రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
గురువారం డిసెంబర్ 21, 2023 www.navatelangana.com

ఎమ్మెల్యేను సన్మానించిన ప్రజాప్రతినిధులు



ఊట్కూర్ : ఉట్కూర్ మండలం సర్పంచ్ సంగం ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ సంఘం నాయకులు ఊట్కూర్ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, చిన్న పొర్ల గ్రామ సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి, లక్ష్మి పల్లి సర్పంచ్ భాస్కర్, మొగ్దుంపూర్ , ఎడవల్లి, నిడుగుర్తి, మల్లేపల్లి , పగిడిమారి, కొల్లూర్ , సమస్తాపూర్ , వివిధ గ్రామాల సర్పంచ్‌ల కుటుంబ సభ్యులు, కృష్ణ , అర్జున్ రెడ్డి, కథలప్ప , మోహన్, శంకరప్ప , సమృద్ధితో పాటు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన పాలకమండలి సభ్యులు



అలంపూర్ : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖను హైదరాబాదులోని వారి నివాసం నందు బుధవారం అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థాన ఈవో పురేంద్ర కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య అధ్వర్యంలో ఆలయ పాలక మండలి సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకలతో దేవ దాయ శాఖ మంత్రికి వేదాశీర్వచనం చేయించారు. అనంతరం వారు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జోగులాంబ ఆలయంలో నిర్వహించనున్న వసంత పంచమి కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రిని ఆహ్వానించారు. ఇందుకు మంత్రి కొండ సురేఖ సుముఖత వ్యక్తం చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామఅయ్యార్ ను కలిశారు.



పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

జోగులాంబ గద్వాల : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్ , చీర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఫార్మ్ 6,7, 8 పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలనీ, ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అన్ని మండలాల్లో తహసీల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్మికుల నిరసన



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎల్ఐసీ బ్రాంచ్ ఆఫీస్‌లో బుధవారం భోజన విరామ సమయంలో డెమోన్‌స్ట్రేషన్‌కి పిలుపునివ్వడం జరిగింది. ఈసందర్భంగా గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాయింట్ ఫ్రంట్ అనగా ఫెడరేషన్ ఆఫ్ ఎల్ఐసి క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఎన్ ఎఫ్ ఐ ఎఫ్ డబ్ల్యూ ఐ, డెవలప్మెంట్ ఆఫీసర్ల సంఘం, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ , ఎల్ఐసి ఎంప్లాయిస్ ఫెడరేషన్, సంయుక్తంగా డెమోన్‌స్ట్రేషన్‌కి పిలుపునిచ్చారు.

డిమాండ్స్..

ఎల్ఐసీ ఉద్యోగులకు వేతన సవరణ బకాయి ఏర్పడి సంవత్సరం గడిచింది. ఏడాది కిందటే చాటర్ ఆఫ్ డిమాండ్స్‌ని మేనేజ్మెంట్ కి సమర్పించడం జరిగింది. బ్యాంకింగ్ రంగంలో వేతన సవరణ దాదాపు పూర్తయిన సంకేతాలు వెలువడుతున్నాయి. ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ బ్యాంకింగ్ రంగ సంఘాల ఐక్య కూటమి యూ ఎఫ్ బీ యూ తో సంప్రదింపులను కొనసాగిస్తూ ఉన్నాయి. ఎల్ఐసి మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ షేరింగ్ పేరున సంఘాలను ఆహ్వానించి అకారణంగా వాయిదా వేసింది. వేతన సవరణకు సంబంధించిన సంప్రదింపులు వెంటనే మొదలు పెట్టాలి. ఎల్ఐసీ సంస్థలో అన్ని క్యాడర్లలో తగినన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. నూతన పెన్షన్ విధానంలో ప్రస్తుతం 10 శాతం మాత్రమే ఉన్న మేనేజ్మెంట్ కాంట్రిబ్యూషన్ 14 శాతానికి పెంచాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కూడా ఎల్ఐసీ లో ఇప్పటివరకు అమలు జరగడం లేదు. వెంటనే ఎన్ పీ ఎస్ లో మేనేజ్మెంట్ కంట్రిబ్యూషన్ 14 శాతానికి పెంచాలి. ఉద్యోగులు, అధికారుల సమస్యలపై యజమాన్య పూ ఏకపక్షపు నిర్ణయాలు సరైనవి కావని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎల్ఐసీ, ఐపీఓ అనంతరం మారిన పరిస్థితులు ఒకపక్క, పోటీదారులతో నూతన వ్యాపారంపై పడుతున్న ప్రభావం మరోపక్క సవాలుగా మారిన సందర్భంలో ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్లను పరిష్కరించి సానుకూల వాతావరణం కల్పిస్తే సంస్థ మరింత బలోపేతం కావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని రంగారావు కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పని గట్టుకొని ప్రభుత్వ రంగ సంస్థలలోని శ్రామికులను వారి భవిష్యత్‌ను నిర్వీర్యం చేసే దిశగా పయనిస్తుందని, అయితే పాలకులు మనల్ని లెక్క చేయకపోవడం కొత్తేమీ కాదని, దీనికి కావలసింది అంతా క్రమం తప్పని పోరాటాలు. ఐక్య పోరాటాలుగా మారితే మరింత తొందరగా విజయం సిద్ధిస్తుందన్నారు. అందులో భాగంగానే నేడు జరుగుతున్న లంచ్ అవర్ డెమోన్‌స్ట్రేషన్ పాలకులకు వినపడేంత గట్టిగా అమలు చేయడమే మన కర్తవ్యం అంటూ మాట్లాడారు.

ఓటర్‌లుగా నమోదు చేసుకోండి

- తహసీల్దార్ వెంకట్రావు

ఉండవల్లి : 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటర్ లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వెంకట్రావు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉండవల్లిలోని బూత్ లెవల్ అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటర్ జాబితాలో పేర్లేకుంటే పేరు చేర్చుకోవడానికి అవకాశం ఉన్నదని, ఫారం 6, 7, 8 లపై సలహాలు అందించారు. మార్పు చేసుకు నేందుకు దూర ప్రాంతాల్లోని ఓటర్లు స్థానికంగా వేరే ప్రాంతాన్ని మార్చుకునే అవకాశం ఉన్నదని. ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని బూత్ లెవల్ అధికారులు పరిశీల నిమిత్తం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి..

కొత్తగా ఓటర్ల పేరు నమోదు చేసుకునేటప్పుడు బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఫారం 6 7 8 పై దృష్టి కేంద్రీకరించాలని మానవపాడు తహసీల్దార్ మహ్మద్‌జుబేర్ తెలిపారు. బుధవారం మండలంలోని జల్లాపురం ఉన్నత పాఠశాలలో బీఎల్ఓలకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఓటర్లు ఇబ్బంది లేకుండా డబల్ పేర్లు ఉన్న చనిపోయిన వారిని మార్పులు చేర్పులు , తప్పులు సరిచేయడం, తదితర వాటిపై దృష్టి కేంద్రీకరించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నమోదు చేయాలని తెలిపారు. సమస్య లు ఉన్నట్లయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్యాడ్ వినియోగం పై శిక్షణ

అలంపూర్ : నెలసరి సమయంలో వినియోగించే ప్యాడ్ తయారీ, వినియోగంపై బుధవారం మండలంలోని లింగనవాయి గ్రామంలోని రైతు వేదికలో విఎస్టి, గ్రామాలయ ప్రతినిధులు మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు రుతు సమయంలో వచ్చే ఇబ్బందులు, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. శిక్షణపొందిన మహిళలకు ధ్రువప త్రా లను అందజేశారు. గ్రామంలో ప్రతిరోజు 50 మంది మహిళలకు శిక్షణ ఇస్తు న్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. ఇలన్ గోవన్, రామచంద్రన్, జాకీర్, భాను, పంచా యతీ కార్యదర్శి రాజేశ్వరి, ఇస్మాయిల్, బీచుపల్లి, ఏఎస్ఎం మల్లమ్మ, ఎంఎల్ఎచ్ సిద్ధ, గ్రామాలయ సిబ్బంది పర్వీన్, లక్ష్మి, ఫర్హాన, రవిత, భారతి, గీతా దేవి, నసీమా బేగం, వెంకటేశ్వర్లు, రామకృష్ణమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా..

వంద పడకల ఆస్పత్రి



- అస్పత్రిలో అందని వైద్యసేవలు
- ఇబ్బందుల్లో రోగులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నిరుపయోగంగా ఆరోగ్య కేంద్రం
- అస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాలని రోగులు, స్థానికుల వేడుకోలు

ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గంలో రోగుల సౌకర్యార్థం 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టిప్పటికీ ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. నూతన భవన నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం రూ.21కోట్లు మంజూరు చేసి హడావుడిన ప్రారంభించింది. నాటి నుంచి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా వైద్య సేవలు అందని దుస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో 100 పడగల ఆసుపత్రి నిర్మించినప్పటికీ ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. నిత్యం రోగులు దూర ప్రాంతాలకు ప్రైవేట్ అస్పత్రులకు వెళుతున్న పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రోగులు ఉన్న ఆస్తులు అమ్ముకొని దుస్థితి ఏర్పడింది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని వందపడకల ఆసుపత్రి ఏర్పాటు చేసినప్పటికీ నేడు కుక్కలు, పందులకు నిలయంగా మారడంతో పాటు పగలు, రాత్రి వేళలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అయినా వైద్యశాఖ అధికారులు కన్నెత్తికు కూడా చూడకపోవడంతో పరిసరాలతో పాటు ఆసుపత్రి భవనం అపరిశుభ్రంగా మారి దుమ్ము, ధూళి మధ్యన కొట్టుమిట్టుతుంది.

అధికారుల పర్యవేక్షణ కరువు..

100 పడకల ఆసుపత్రి నూతన ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన పగడ్బ రాత్రివేళ పర్యవేక్షణ రక్షణ లేక భద్రత కరువైంది. ప్రభుత్వం, అధికారులు భద్రత ను ఏర్పాటు చేయడంలోపూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. కోట్ల రూపాయలు పెట్టి నిర్మా ణాలు చేపట్టిన ఆసుపత్రి భవనాన్ని కాపాడుకోలేని దుస్థితి ఏర్పడిందని స్థానికులు, రోగులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే భద్రత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైద్యులు కరువు..

పేరుకు మాత్రమే వంద పడకల ఆసుపత్రి.. ఆస్పత్రిలో వైద్యులు లేకపోవడంతో రోగులకు వైద్యసేవలు అందని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం మేరకు.. వంద పడకల ఆసుపత్రి నిధులు మంజూరు చేసి అప్పుడు కాదు ఇప్పుడు అన్నట్లు ప్రారంభోత్సవాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి వైద్యసేవలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అస్పత్రికి అందని పరికరాలు..

వంద పడకల ఆసుపత్రికి మెటీరియల్ ఇంకా రాకపోవడంతో రోగులకు వైద్య సేవలు అందే దుస్థితి కనపడడం లేదు. నూతన భవన నిర్మాణము ఏర్పాటుచేసిన వస్తూ సామాగ్రి , మెటీరియల్ ఇంతవరకు రాకపోవడంతో భవనం మాత్రమే ఉన్నది . ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి 100 పడగల ఆసుపత్రి భవనంలో అన్నీ సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బందిని నియమించి నియోజవర్గ ప్రజలకు సేవలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాలి..



వందపడకల ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురావాలి. గతంలో వంద పడగల ఆసుపత్రి నిర్మించినప్పటికీ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలందించాలి. లేని పక్షంలో కోట్లు వెచ్చించి నిర్మించిన ఆస్పత్రి భవనం నిరుపయోగంగా మారడంతో పాటు ప్రభుత్వ ధనం వృథా అవుతోంది.

– సుంకన్న , స్థానికుడు .

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

– జెడ్పీ చైర్ పర్సన్ సరిత – కేటీదొడ్డి, నందిన్నె జెడ్పీ హైస్కూళ్లలో ఆకస్మిక తనిఖీ



ధరూర్/గట్టు : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత అన్నారు. బుధవారం గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల పరిషత్ పాఠశాల, నందిన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జెడ్పీ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి పాఠశాలలోని సమస్యలు, ఉపాధ్యాయుల బోధనపై అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా టీచర్ల కొరత, అదనపు గద్వాల సమస్య, నాణ్యమైన భోజనం అందడం లేదని జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేను ప్రకారం భోజనం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాఠశాల అదనపు బిల్డింగ్ పనులను పరిశీలించి చరవాణి ద్వారా మండల విద్యాశాఖ అధికారి సురేష్ తో మట్లాడి అసంపూర్తి పనుల నిర్లక్ష్యానికి కారణం అడిగి తెలుసుకుని, వెంటనే కాంట్రాక్టర్ తో మట్లాడి అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేసి అదనపు గదులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.



ఉత్సాహంగా బండలాగుడు పోటీలు

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

గట్టు /ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని సోంపురం గ్రామంలో మర్రెమ్మ అవ్వ దేవర సందర్భంగా గ్రామస్తుల అధ్వర్యంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల అసెంబ్లీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంతాలలో రైతు సంబురాలు నిర్వహించుకోవడం సంప్రదాయమని అన్నారు. రైతు శ్రేయస్కరం కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, కాంగ్రెస్ హయాంలో గద్వాల ప్రాంతం సస్యశ్యామలంగా చేస్తానని అన్నారు. కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, నందిన్నె ఎంపీటీసీ గీత, ఆనంద్‌గౌడ్, మహేష్, నరసింహులు,ఆటో నరసింహ, జయప్ప, దేవదాసు, ఆంజనేయులు, నందిన్నె వెంకటేష్, రామన్‌గౌడ్, యర్సన్ దొడ్డి గోవింద్, గుంత శ్రీను, రామకృష్ణ, నరసింహ, రాఘవేంద్ర, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా విద్యాధికారి



ఊట్కూర్ : టీచర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ పేర్కొన్నారు. బుధవారం ఊట్కూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జాలీ ఫోనిక్స్ టీమ్, డీఆర్పీల ద్వారా జాలి ఫోనిక్స్, ఎఫ్. ఎల్. ఎన్ 2.0 అమలు తీరును జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ పరిశీలించారు. మధ్యాహ్నం నుంచి జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో ఊట్కూర్‌లోని రైతు వేదికలో, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనా చేసి వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న టీచర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఫోనిక్స్ అమలులో చాలా పాఠశాలలు మెరుగ్గా అమలు పరుస్తున్న ఎడవెల్లి గ్రామ యూపీఎస్ పాఠశాల నిడుగుర్తి, ప్రాథమిక పాఠశాల ఓబులపూర్, యూపీఎస్ పాఠశాల మల్లె పల్లి, ఊట్కూర్ ఉర్దూ మీడియం, సీపీఎస్ ఊట్కూర్, సీపీఎస్ పులిమామిడి పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఫోనిక్స్ ద్వారా విద్యార్థులు ఆంగ్లంలో అనర్గ ళంగా మాట్లాడతారని, అందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్లాన్ అనుగుణంగానే నేర్పాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల భాష సామర్థ్యాలు మెరుగయ్యేందుకి మాత్రమే లైబ్రరీ పీరియడ్ ఉపయోగపడుతుందని, అందుకు అందరూ ఉపాధ్యా యులు చొరవ తీసుకుని ప్రతీ విద్యార్థి ధారాళంగా చదివేలా శిక్షణ ఇవ్వాలని, లైబ్రరీ పకడ్బందీగా అమలుపరచాలన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వర్క్ బుక్స్ ను మూల్యాంకనం చేయాలని, ఎఫ్ఎల్ఎన్ ఏపీపీలో నెల వారీగా నమోదు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ విద్యాసాగర్, జీహెచ్ఎం రమేష్ , ఏఎస్ఓ శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ సురేష్, ఎంఈఓ వెంకటయ్య, సీహెచ్ఎం సత్యనా రాయణ, వెంకట్ రెడ్డి డీ.ఆర్.పీ శ్రీకాంత్, రాఘవేంద్ర, నరేందర్ శ్రీనివాస్,లక్ష్మన్ ,అపర్ణ ,జానకి రాములు, రాజునాయక్, భాస్కర్ రెడ్డి, రసీద్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి రైతుల రాస్తారోకో..

- రెండు గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే



ఊట్కూర్ : పత్తి ధర క్వింటాల్‌కు వంద రూపాయలు తగ్గటంతో పత్తి రైతులు బుధవారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామ సమీపంలోని పత్తి మిల్ ముందు నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు మాట్లాడుతూ పత్తి క్వింటాల్ కు రూ.7020 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం వరకు క్వింటాల్ పత్తికు రూ. 7020 చెల్లించారని, ఇప్పుడు కూడా అదే రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం పత్తి అమ్ముకోవాలన్న క్వింటాల్‌కు రూ 6,920 తీసుకోవటం జరుగుతుందని అధికారులు చెప్పటం సరైనది కాదని రైతులు పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ లక్ష్మణ్ , సీసీఐ అధికారి రాహుల్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయటం జరుగుతుందని, తమ చేతిలో ఏమీ లేదని రైతులకు నచ్చచెప్పి పత్తి కొనుగోళ్లను ప్రారంభించారు. దీంతో రైతులు రాస్తారోకోను విరమించారు. మక్తల్ - నారాయణ పేట్ రహదారి పై దాదాపు కిలోమీటర్ వరకు నిలిచిన వాహనాలను పోలీసులు క్లియర్ చేశారు.

కుస్తీ పోటీలో మెరిసిన గురుకుల విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రాజారాం



ధన్వాడ : తెలంగాణ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ నెల 18 నుంచి 20వరకు రంగారెడ్డి జిల్లా సబ్జమండి క్రీడామైదానంలో ఈ పోటీలు కొనసాగాయి. కొండా పూర్ విద్యార్థులు సందీప్ (69కేజీ) బంగారు పతకం, దర్గాప్రసాద్ (61కేజీ) రజత పతకం, శేషు (55కేజీ) రజత పతకం సాధించారని గురుకుల ప్రిన్సిపాల్ ఎం. రాజారాం తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ పి. సురేష్ రావు, పీ. నాగమణి, కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్, పీఈటీ సుగుణాకర్, రెజ్లింగ్ కోచ్ శ్రీనివాస్, నారా యణపేట జిల్లా రెజ్లింగ్ సంఘం ప్రతినిధి రవికు మార్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

నైపుణ్యతను పెంపొందించేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం : ఎంఈఓ

ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించే ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ ద్వారా నైపుణ్యత పెంపొం దించేందుకు తోడ్పాటు అందిస్తుందని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం మానవపాడు మండలంలోని ప్రాథమిక ప్రతినికొన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులతో జెడ్పీహెచ్ఎస్ మానవపాడులో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ. ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల వారీగా రిపోర్ట్ అందించి సూచనలు, సలహాలు అందించారు. అభ్యసన క్రియలను విద్యా బోధనలు పిల్లవానికి అర్థమయ్యే విధంగా చెప్పే విధానంపై అవగాహన కల్పించారు. మండలంలోని 50శాతం ఉపాధ్యాయులు మాత్రమే ఈ సమావేశానికి హాజరైనట్లు పేర్కొన్నారు. గురువారం మిగతా ఉపాధ్యాయులు అందరికీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఉపా ధ్యాయుడు బాధ్యత గా మెలిగి నైపుణ్యత పెంపొం దించేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఎంతో దోహదప డుతుందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు .. ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమా వేశంలో శిక్షణ నిర్వకులు జయప్రకాష్, విద్యాబోధకులు, జెడ్పీహెచ్.ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన జంటలను అధికారులు ఆశీర్వదించాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోనీ,సరస్వతి దేవాలయం ఎదురుగా గల జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ యందు ఈనెల 22న శుక్రవారం ఉదయం 10.05 నిమిషములకు శుభ ముహూర్తాన అరక్షిత (అనాధ) పిల్లలు దీపిక,మల్లీశ్వరిల వివాహం హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథమ్ తెలిపారు. ఈ వివాహాలకు ఆశ్రమ కమిటీ,శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు అందరూ కలిసి ఉప్పునుంతల మండలం వెలుటూరు గ్రామంలోని సతీష్ రెడ్డి మరియు కిరణ్ కుమార్ రెడ్డి గార్లతో వివాహం నిర్ణయించారు. ఈనెల 22వతేది శుక్రవారం ఉదయం10:05ని.లకు ఆశ్రమ ప్రాంగణంలో వివాహం ఘనంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రోచరణల మధ్య హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహిస్తున్నారు. గురువారం నాడు ఉదయం పందిరి మరియు 11 గంటలకు పెళ్లికూతురు కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు అధికారులు సామాజిక నాయకులు మహిళలు,పిల్లలు దీపిక,మల్లీశ్వరి ల నూతన జంటలను అక్షింతలతో, ఆశీర్వదించి,స్వీకరించగలరని ఆయన కోరారు.వివరాలకు 9848320723 నెంబర్లో సంప్రదించాలన్నారు.

ఇండియా క్రాఫ్ట్స్ మేళా



మాదాపూర్‌లో అల్ ఇండియా క్రాఫ్ట్ మేళ సందర్భంగా చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సంగీత సిస్టర్స్, సంగీతకళా, రాజ్యలక్ష్మి శిష్య బృందం ఆలపించిన పాటలు ఎంతగానో అలరించాయి. నాట్యగురువులు, మద్దాలి ఉషాగాయత్రి, శిష్యబృందం, వాణి భవాని బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఝుమ్ ఝుమ్ తనన, నమశ్శివాయతేయ్, అలరులు కురియగా, శరణం భవ, ఒకపరి కొకపరి, చక్కని తల్లికి, కదన కుతూహల తిల్లాన అంశాలను వాణి, కుమారి నీరజ, లక్ష్మి, కుమారి ఉజ్వల , శ్వేతా, కుమారి చక్రిలు చక్కని ప్రదర్శన ఇచ్చారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)కళాశాలల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం



- హైదరాబాద్ రంగారెడ్డి ప్రాంతీయ సమన్వయ అధికారిని డాక్టర్ శారద వెంకటేష్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గౌలిదొడ్డి (గర్ల్స్), గౌలిదొడ్డి (బాయ్స్), చిలుకూరు, షేక్‌పేట్, నార్సింగి, వికారాబాద్ (సీఓఈ)లో 2024 -25 సంవత్సరానికిగాను ఇంటర్ అడ్మిషన్స్‌కు నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 10 తరగతి పూర్తయిన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతీయ సమన్వయాధికారి డా. శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఓఈలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమాశంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ గురుకులాల సంస్థ సీఓఈ సెట్ 2024-25కి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 16.12.2023 నుండి 15.01.2024 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈసీఓఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన వారికి అకడమిక్ బోధనతోపాటు ఐఐటీ, నీట్ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇస్తామని అభ్యర్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవవలసి ఉంటుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. గ్రామంలో చుట్టు పక్కల ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ సమాచారాన్ని అందజేసి వారిని ఈ ఎంట్రన్స్ పరీక్షకు అప్లై చేసుకునేలా ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు తెలిపారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ నోటిఫికేషన్

- హైదరాబాద్ రంగారెడ్డి ప్రాంతీయ సమన్వయ అధికారి డాక్టర్ శారద వెంకటేష్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి 2024-25విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గ్రామీణ ప్రాంతాలో నివసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్యను అందించడానికి వారిలో నిగూడీకృతమై ఉన్న ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో వారిని ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక చేయబడిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి డాక్టర్ శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.అప్లికేషన్ ప్రారంభ తేదీ 18-12-2023, అప్లికేషన్ చివరి తేదీ : 06-01-2024, ప్రవేశ పరీక్ష తేదీ : 11-02-2024 సమయం : ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఉంటుందన్నారు. అప్లికేషన్ వెబ్సైట్ www.tswreis.ac.ww.tgcet.cgg.gov.inwww.tgtwgurukulam.telangana.gov.www.mjpt-bcwreis.telangana.gov.in విద్యార్థుల ప్రగతికి సోపానాలు అప్లికేషన్ చేసేందుకు కావలసినవి1. విద్యార్థి పేరు2. స్కూల్ బోనఫైడ్‌లో ఉన్న DATE OF BIRTH 3. మొబైల్ నెంబర్ 4. విద్యార్థి ఆధార్ నెంబర్ 5. కులం (వివరాలు) 6. విద్యార్థి ఫోటో 7. విద్యార్థి సంతకం కావాలని తెలిపారు.

నర్క్యాడలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ






నవతెలంగాణ-శంషాబాద్

అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం శంషాబాద్ మండల పరిధిలోని నర్క్యాడ గ్రామం స్వగృహ వెంచర్‌లో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం బుక్క కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, జిల్లా నాయకులు నానవాళ్ళ కుమార్ యాదవ్, మల్కారం పీఏసీఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ స్వీకరించి నిష్ఠతో స్వాములు దీక్షలు చేయడం వల్ల వాళ్ల లోపల ఉన్న చెడును వదిలి మంచి మార్గాన్ని నడవడానికి ఉపయోగపడుతుందన్నారు. మాలదారులందరూ క్రమశిక్షణతో అయ్యప్ప దీక్షను విజయవంతంగా ముగించుకోవాలని కోరారు. ఈ పడిపూజకు అయ్యప్ప స్వాముల అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమం గురుస్వామి దిరిశాల నాగేశ్వరరావు నిర్వహించారు. స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు సందన వెళ్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, పర్వతం వినోద్, మెండే కుమార్, సన్నిధాన స్వాములు బుర్కుంట సంజీవ, శ్రీను, నరసింహ చారి, బి. నాగేష్, ప్రవీణ్, మహేష్, అరుణ్, రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి



నవతెలంగాణ -కందనూలు

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కలెక్టర్లను ఆదేశించారు. ఆయన బుధవారం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఓటర్ల నమోదు ప్రక్రియను సంబంధిత బిఎల్ఓ ల ద్వారా పకడ్బందీగా చేపట్టినట్లు వివరించారు.ఓటర్ల నమోదు మార్పుల పై వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు ఓటర్ల నమోదుపై దృష్టి సారించినట్లు వివరించారు.అదనపు కలెక్టర్ సీతారామారావు నాగర్ కర్నూల్ ఇన్చార్జి ఆర్డీవో రామిరెడ్డి అచ్చంపేట ఆర్డిఓ గోపిరామ్ ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ ఇతర అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.

ఓటర్ నమోదు పై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్
- జిల్లాస్థాయి గణిత ప్రతిభాపరీక్ష విజయవంతం



నవతెలంగాణ కందనూలు

స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు .లత అధ్యక్షతన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి , తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొనిజిల్లాలోని అన్ని మండలాల నుండి విచ్చేసిన 126 మంది విద్యార్థు ల లో జిల్లా స్థాయిలో విజేతలకు తెలుగు మరియు ఇంగ్లీష్ లలో విడివిడిగా ప్రథమ బహుమతి1500, ద్వితీయ బహుమతి వెయ్యి రూపాయలు ద్వితీయ బహుమతి 500, సర్టిఫికెట్లతో అభినందించారు. కార్యక్ర మంలో మిడిదొడ్డి వారి సేవ సంస్థ అధ్యక్షులు శివశంకర్, రాధాకృష్ణ ,పాండురంగం,, పరీక్షల విభాగం అధికారి రాజాశేఖర్ రావు, సైన్స్ అధికారి ఏ కృష్ణారెడ్డి, ఏఎంఓ షర్ఫుద్దీన్, జి సి డి ఓ సూర్య చైతన్య, స్టాటిస్టికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్ , ఆర్థిక కార్యదర్శి శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులు ఏ పని కుమార్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గంగాపురం శ్రీనివాస్ , బి రవికుమార్, డి.సత్య నారాయణ రెడ్డ , సాయి శంకర్ , కొత్త శ్రీధర్ రావు, పి శంకర్, వనజ,, సంధ్య , ప్రకాష్, శ్రీనివాసులు ,వెంకటేష్ మరియు జిల్లా నుండి గణిత ఉపాధ్యాయులు 80 మంది పాల్గొన్నారు.శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని ఎస్ సి ఈ ఆర్ టీ వారు నిర్వహించు సెమినార్కు జిల్లా నుండి కందికొండ శ్రీనివాస్ ఏ వనజ సంధ్యారాణి మరియు మాంకాళి ప్రకాష్లు ఎంపిక చేయాలని తెలియజేస్తూ సన్మానించారు.విద్యాశాఖ అధికారి ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన లక్ష్మణరావు కందికొండ శ్రీనివాస్ లను. సన్మానించారు. విజేతలుజిఇంగ్లీష్ విభాగం ప్రథమ బహుమతి సిహెచ్ హరిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారగొండ ,ద్వితీయ బి కిరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారగొండ, హర్షవర్ధన్ సాగర్ తృతీయ బహుమతి ఎం జె పి స్కూల్ సింగోటం .తెలుగు మీడియం ఆర్ జస్వంత్ ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ ఆలేరు, ద్వితీయ బహుమతి పి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మన్ పెట్, తృతీయ డి శివాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల కల్వకుర్తి. అందుకున్నారు.

పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలి

- ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

నవతెలంగాణ- వికారాబాద్ ప్రతినిధి

నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పోలీస్ డిపార్ట్‌మెంట్ తరుపున కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. వవాటిని ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. డీజే, సౌండ్ బాక్స్‌లకు, పెద్ద శబ్దాలకు ఎలాంటి అనుమతులూ లేవని రిసార్ట్, ఫామ్‌హౌస్‌లపై ప్రత్యేకమైన నిఘా వుంటుందన్నారు. రిసార్ట్, ఫార్మ్ హౌస్‌లో ఎలాంటి ఆశీల్లత కార్యక్రమాలూ జరపకూడదన్నారు. మద్యం తాగి, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, చేసినా వాహన నియామ నిబంధలను పాటించకపోయినా వారిపై వాహనాలు సీజ్ చేసి చట్ట ప్రకారమైన చర్యలు తప్పవన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారుల నిరంతరం పకడ్బందీ పెట్రోలింగ్, బందోబస్తులు ఏర్పాటు చేశామన్నారు. న్యూఇయర్ వేడుకలకు రాత్రి 1 గంట వరకు ముగించాల న్నారు. పోలీసుశాఖ నుండి వెలువడిన సూచనలు సలహాలను అతిక్రమించిన వారిపై ప్రజా భద్రత రీత్యా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు.

మొదలైన పత్తి కొనుగోలు



- పీఎస్‌సీఎస్ చైర్మన్ కటకం శివకుమార్

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండలంలోని నీటూర్ గేటు సమీపంలో విజయ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్లులో (సీసీఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు మొదలయ్యిందని పిఏసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ తెలిపారు. బుధవారం ఆయన పూజ చేసి పత్తి కొనుగోలు ప్రారంభించారు, పత్తి కొనుగోలు ప్రారంభించడంతో జిన్నింగ్ మిల్లుకు పత్తి అమ్మేందుకు రైతులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. రైతులు పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంటలకు పెద్దచెరువు నీరు



నవతెలంగాణ-దోమ



మండల పరిధిలోని అయినపూర్ గ్రామ చెరువును ఆయకట్ట చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ గార్లపల్లి మల్లేష్, ఎంపీటీసీ విజయ ఆంజనేయులు ఇరిగేషన్ ఆఫీసర్ ద్వారా అయినాపూర్ గ్రామంలో పంటల సాగు కోసం చెరువులో నీటిని యాసంగి పంటల కోసం అయినాపూర్ పెద్ద చెరువు నుండి తూము ఎత్తి కాల్వల ద్వారా నీటిని వదిలారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్కా రాములు, ఎస్ఎంసీ చైర్మన్ పొట్ట సాయిలు,గుడ్ల నరసింహులు,పిట్ల నర్సింలు,వడ్డే నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కకూ పాదులు

నవతెలంగాణ-దోమ

మొక్కల సంరక్షణకు నెలకోసారి పాదులు చేయాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం నుండి బాస్పల్లి తిమ్మైపల్లి రూట్లలో నాటిన అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించి ఉపాధి కూలీలతో మొక్కలకు పాదులు చేయిస్తున్న పనులను పరిశీలించారు. ప్రతీ మొక్కకు పాదులు క్రమం తప్పకుండా చెస్తూ వారంలో రెండు సార్లు మొక్కలకు నీరు పట్టే విధంగా చూడండని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు ఇకనుండి మొక్కలకు క్రమం తప్పకుండా టాంకర్ ద్వార నీరు ఇవ్వాలని పంచాయతీ సిబ్బందిని కోరారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



- డీఎల్‌పీఓ శంకర్ నాయక్

నవతెలంగాణ-కొడంగల్



పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎల్పీఓ శంకర్ నాయక్ అన్నారు. కొడంగల్ మండలంలోని ఇంధనూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ బాల్‌రెడ్డితో కలిసి గ్రామంలోని విధులను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌ను గ్రామంలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం కొడంగల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎంపీఓ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఎప్పటికప్పుడు మురికి కాలువలలో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు ఉంటే తొలగించాలన్నారు, నిత్యం సమయానుకూలంగా పంచాయతీలకు చేరుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నర్సరీలలో మొక్కలు చనిపోకుండా ఉదయం, సాయంత్రం సమయాలలో నీరందించేందుకు కృషిచేసి హరితరానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు, పరిశుద్ధ పనులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళారి చిత్ర దర్శకుడు కచిడి గోపాల్ రెడ్డికి ప్రశంసల వెల్లువ



- దళారి సక్సెస్ మీట్ లో డైరెక్టర్ కచిడి గోపాల్ రెడ్డిని ప్రశంసించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్‌లి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పివిఆర్ మాల్ ఎర్రమంజిల్ సినిమా హాల్లో దళారి చిత్రం చూసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ దళారి చిత్ర దర్శకుడు కచిడి గోపాల్ రెడ్డి గారిని ప్రశంసల వెల్లువలో ముంచెత్తాడు. విజయవంతమైన దళారి చిత్రంలో తనకు ఒక క్యారెక్టర్ ఇచ్చి ప్రోత్సహించినందుకు దర్శకుడు గోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. విభిన్నమైన కథాంశంతో దళారి వ్యవస్థపై రూపొందిన సినిమాలో కథ, స్క్రీన్ ప్లే డైలాగులతో సినిమాను దర్శకుడు నడిపించిన విధానం అమోఘంగా ఉంది వారు తెలిపారు. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సంగీతం సినిమాకు ప్లస్ అయ్యాయని అన్నారు. ప్రధాన పాత్రలు పోషించిన రాజీవ్ కనకాల, షకలక శంకర్ అద్భుతమైన ప్రదర్శన చేశారు. సినిమా చాలా బాగుందని వారు అన్నారు. అందరూ దళారి సినిమా చూడాలని చూసి ఆదరించాలని అన్నారు. అద్భుతమైన సినిమాలు రూపొందించినందుకు దళారి దర్శకులు కచిడి గోపాల్ రెడ్డి నిర్మాత వెంకట్ రెడ్డి, సంగీత దర్శకులు రాజ్ కుమార్, నటీనటులు టీమ్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.